
# పంచముఖ హనుమత్ కవచ స్తోత్రమ్


## - భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



# హనుమంతుడు పంచముఖుడు ఎలా అయ్యాడు?

మైరావణ వృత్తాంతం ప్రకారం - రావణుడు సీతను అపహరించడం. సీతను తిరిగి అప్పగించమంటూ రాముడు పంపిన రాయబారం బెటిసికొట్టడం తెలిసిందే. సీతను లంకనుంచి విడిపించేందుకు రామ రావణుల మధ్య భీకర సంగ్రామం మొదలవుతుంది. రాముడిని సాధారణ మానవుడిగా భావించి పోరులోకి దిగిన రావణుడు, యుద్ధం గడుస్తున్న కొద్దీ తన సేన తగ్గిపోవడం, కుమారుడు ఇంద్రజిత్తు సహితం యుద్ధలో నేలకొరగడంతో భయపడతాడు.

దీంతో పాతాళ లోకానికి అధిపతి అయిన తన బంధువు మైరావణుని సాయం కోరతాడు. మైరావణుడి నుంచి రామ లక్ష్మణులకు ఆపద పొంచి ఉందని గ్రహించిన హనుమంతుడు వారికి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తాడు. అయిన వాటిని ఛేధించుకుని అందరి కళ్లుగప్పి రామ లక్ష్మణులను పాతాల లోకానికి అపహరించుకుపోతాడు. మైరావణుడు.

దీంతో రామ లక్ష్మణుల కోసం ఆంజనేయుడు కూడా పాతాళానికి చేరుకుంటాడు. మైరావణుని రాజ్యానికి రక్షణగా ఉన్న మకరధ్వజుడు అనే వింతజీవిని చూస్తాడు. ఆ మకరధ్వజుడు సీతాన్వేషణ సమయంలో తన శరీరం నుంచి వెలువడిన స్వేదాన్ని గ్రహించిన ఓ జలకన్యకు జన్మించిన కుమారుడేనని మారుతి తెలుసుకుంటాడు. అయినా విధి ధర్మాన్ని అనుసరించి మకరధ్వజుడు హనుమంతునితో యుద్ధానికి సిద్ధపడతాడు. ఇరువురి మధ్య జరిగిన భీకరపోరాటంలో హనుమంతునిదే పైచేయి అవుతుంది.

మైరావణుని రాజ్యంలోకి ప్రవేశించిన హనుమంతుడు ఆతనితో యుద్ధం చేస్తాడు. కాని మైరావణపురంలో ఐదు దిక్కులలోను వెలుగుతున్న దీపాలను ఒకేసారి ఆర్పితే కానీ మైరావణుని సంహరించలేనని తెలుసుకుని, దానికోసం తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ, ఊర్ధ్వముఖాలు వ్యాపించేలాగ అయిదు ముఖాలను ధరించి ఆ దీపాలను ఒకేసారి ఆర్పేస్తాడు. ఈ రూపంలో భాగంగానే అయిదు శిరస్సులతో పాటు ఏర్పడిన పది చేతులలో వివిధ ఆయుధాలను ధరించి మైరావణుని అంతం చేస్తాడు. అప్పటినుంచే పంచముఖ ఆంజనేయునిగా పూజలందుకుంటాడు.

పంచ అంటే అయిదు. ఐదు అనే సంఖ్య పంచ భూతాలకు, ఐదు కర్మేంద్రియాలకు జ్ఞానేంద్రియాలకు ప్రతీక.

...18


Kiron Type Institute

## శ్రీసుదర్శన సంహితలోని శ్రీరామచంద్రసీతా ప్రోక్తమైన

# పంచముఖ హనుమత్ కవచ స్తోత్రమ్

## - భావార్థముతో -

## అంజనేయుని పంచముఖాల ప్రాశస్త్యం

తూర్పుముఖంగా ఉన్న హనుమ ముఖం ప్రశాంతతను, జయాన్ని ఇస్తుంది.

దక్షిణ ముఖంగా ఉన్న నారసింహ ముఖం నిర్భీతిని, జయాన్ని కల్గిస్తుంది.

పశ్చిమ ముఖంగా ఉన్న గరుడ ముఖం విషప్రయోగాలు, మంత్ర ప్రయోగాలను నిర్వీర్యం చేస్తుంది.

ఉత్తర ముఖంగ ఉన్న వరాహ ముఖం సంపత్తిని, అభివృద్ధిని ప్రసాదిస్తుంది.

ఊర్థ్వ ముఖంగ ఉన్న హయగ్రీవ ముఖం జ్ఞానాన్ని, సత్సంతానాన్నీ ఇస్తుంది.

\- - - === - - -

(ఈ కవచం ఉగ్ర హనుమను ఉద్దేశించినది. మామూలు స్తోత్రాల వలె కాక ఇందులో రక్షణకోసం చేర్చిన పలు తాంత్రిక మంత్రాలు కనిపిస్తాయి.)

\- - - === - - -

స్తోత్రం చివర దీనిని రాముడు సీతకు ఉపదేశించినట్లువుంది. = శ్రీ పంచముఖ హనుమత్ కవచ మంత్రానికి == ఋషి - బ్రహ్మ = చందస్సు - గాయత్రి = దేవత - పంచముఖ విరాట్ హనుమ = బీజం - హ్రీం = శక్తి - శ్రీం = కీలకం - క్రౌం = కవచం - క్రూం = అస్త్రం - క్రైం = ఇతి దిగ్బందః (వీటితో అష్టదిక్కులు దిగ్బంధం)

ఓం శ్రీ గణేశాయ నమః ।

ఓం శ్రీ ఉమామహేశ్వరాభ్యాం నమః ।

ఓం శ్రీ సీతారామచన్ద్రాభ్యాం నమః ।

ఓం శ్రీ పఞ్చవదనాయాఞ్జనేయాయ నమః ।

అథ శ్రీ పఞ్చముఖీహనుమత్కవచప్రారంభ్యః ।

## శ్రీ పార్వత్యువాచ:

సదాశివ వరస్వామిజ్ఞానద ప్రియకారకః।
కవచాది మయా సర్వం దేవానాం సంశ్రుతం ప్రియ॥

ఇదానీం శ్రోతుమిచ్ఛామి కవచం కరుణానిధే।
వాయుసూనోర్వరం యేన నాన్యదన్వేషితం భవేత్।
సాధకానాం చ సర్వస్వం హనుమత్ప్రీతి వర్ధనమ్॥

## శ్రీశివ ఉవాచ:

దేవేశి దీర్ఘనయనే దీక్షాదీప్తకలేవరే।
మాం పృచ్ఛసి వరారోహే న కస్యాపి మయోదితమ్॥

కథం వాచయం హనుమతః కవచం కల్పపాదపమ్।
స్త్రీరూపా త్వమిదం నానాకుటమణ్డిత విగ్రహమ్॥

గహ్వరం గురుగమ్యం చ యత్ర కుత్ర వదిష్యసి।
తేన ప్రత్యుత పాపాని జాయన్తే గజగామిని॥

అతఏవ మహేశాని నో వాచ్యం కవచం ప్రియే॥

## శ్రీపార్వత్యువాచ:

వదాన్యస్య వచోనేదం నాదేయం జగతీతలే।
స్వం వదాన్యావధిః ప్రాణనాథో మేప్రియకృత్సదా॥

మహ్యం చ కిం న దత్తం తే తదిదానీం వదామ్యహమ।
గణపం శాక్త సౌరే చ శైవం వైష్ణవముత్తమమ్॥

మన్త్రయన్త్రాదిజాలం హి మహ్యం సామాన్యతస్త్వయా।
దత్తం విశేషతో యద్యత్తత్సర్వం కథయామి తే॥

శ్రీరామ తారకో మన్త్రః కోదణ్డస్యాపి మే ప్రియః।
నృహరేః సామరాజో హికాలికాద్యాః ప్రియంవద॥

దశావిద్యావిశేషేన షోడశీమన్త్రయాయికాః।
దక్షిణామూర్తిసంజ్ఞోఽన్యో మన్త్రరాజో ధరాపతే॥

సహస్రార్జునకస్యాపి మన్త్రా యేఽన్యే హనూమతః।
యే తే హ్యదేయా దేవేశ తేఽపి మహ్యం సమర్పితాః॥

కిం బహూక్తేన గిరిశ ప్రేమయాన్త్రితచేతసా।
అర్ధాఙ్గమపి మహ్యం తే దత్తం కిం తే వదామ్యహమ్।
స్త్రీరూపం మమ జీవేశ పూర్వం తు న విచారితమ్॥

## శ్రీశివ ఉవాచ:

సత్యం సత్యం వరారోహే సర్వం దత్తం మయా తవ।
పరం తు గిరిజే తుభ్యం కథ్యతే శ్రుణు సామ్ప్రతమ్॥

కలౌ పాఖణ్డబహులా నానావేషధరా నరాః।
జ్ఞానహీనా లుబ్ధకాశ్చ వర్ణాశ్రమ బహిష్కృతాః॥

వైష్ణవత్వేన విఖ్యాతాః శైవత్వేన వరాననl
శాక్తత్వేన చ దేవేశి సౌరత్వేనేతరే జనాఃll

గాణపత్యేన గిరిజే శస్త్రజ్ఞానబహిష్కృతాఃl
గురుత్వేన సమాఖ్యాతా విచరిష్యన్తి భూతలేll

తే శిష్యసఙ్గ్రహం కర్తుముద్యుక్తా యత్ర కుత్రాచిత్l
మన్త్రాద్యుచ్చారణే తేషాం నాస్తి సామర్థ్యమమ్బికేll

తచ్ఛిష్యాణాం చ గిరిజే తథాపి జగతీతలేl
పఠన్తి పారయిష్యతి విప్రద్వేషపరాః సదాll

ద్విజద్వేషపరాణాం హి నరకే పతనం ధ్రువమ్l
ప్రకృతం వచ్మి గిరిజే యన్మయా పూర్వమీరితమ్ll

నానారూపమిదం నానాకూటమణ్డిత విగ్రహమ్l
తత్రోత్తరం మహేశానే శృణు యత్నేన సామ్ప్రతమ్ll

తుభ్యం మయా యదా దేవి వక్తవ్యం కవచం శుభమ్l
నానాకూటమయం పశ్చాత్త్వయాऽపి ప్రేమతః ప్రియమ్ll

వక్తవ్యం కత్రచిత్తత్తు భువనే విచరిష్యతిl
విశ్వాన్తఃపాతినాం భద్రే యది పుణ్యవతాం సతామ్ll

సత్సమ్ప్రదాయశుద్ధానాం దీక్షమన్త్రవతాం ప్రియేl
బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా విశేషేణ వరాననేll


Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

ఉచారణే సమర్థానాం శాస్త్రనిష్ఠావతాం సదా।
హస్తాగతం భవేద్భద్రే తదా తే పుణ్యముత్తమమ్॥

అన్యథా శూద్రజాతీనాం పూర్వోక్తానాం మహేశ్వరి।
ముఖశుద్ధివిహీనానాం దిమ్భికానాం సురేశ్వరి॥

యదా హస్తగతం తత్స్యాత్తదా పాపం మహత్తవ।
తస్మాద్విచార్యదేవేశి హ్యధికారిణమమ్బికే॥

వక్తవ్యం నాత్ర సన్దేహో హ్యన్యథా నిరయం వ్రజేత్।
కిం కర్తవ్యం మయా తుభ్యముచ్యతే ప్రేమతః ప్రియే॥
త్వయాపీదం విశేషేణ గేపనీయం స్వయోనివత్॥

ఓం శ్రీపఞ్చవదనాయాఞ్జనేయాయ నమః । ఓం అస్య శ్రీ పఞ్చముఖహనుమన్మన్త్రస్య । బ్రహ్మా ఋషిః । గాయత్రీ ఛందః । పఞ్చముఖవిరాట్ హనుమాన్దేవతా । హ్రీం బీజమ్ । శ్రీ శక్తిః । క్రౌం కీలకమ్ । క్రూం కవచమ్ । క్రైం అస్త్రాయ ఫట్ । ఇతి దిగ్బన్ధః ।

## శ్రీ గరుడ ఉవాచ:

01. అథ ధ్యానం ప్రవక్ష్యామి శృణు సర్వాఙ్గసున్దరి।
యత్కృతం దేవదేవేన ధ్యానం హనుమతః ప్రియం॥

ఓ సుందరీ! ఇప్పుడు నేను ధ్యాన శ్లోకం పఠిస్తున్నాను. దేవదేవ ప్రోక్తమైన ఈ స్తోత్రం హనుమకు ప్రీతికరమైనది.

\- - - === - - -

02. పఞ్చవక్త్రం మహాభీమం త్రిపఞ్చనయ నైర్యుతమ్।
బాహుభిర్దశ భిర్యుక్తం సర్వకామార్థ సిద్ధిదమ్॥

పంచముఖాలు, భారీకాయం, పదిహేను నేత్రాలు, పది చేతులుకల హనుమ కోరిన వరాలన్నీ ఇస్తాడు.

\- - - === - - -

03. పూర్వంతు వానరం వక్త్రం కోటిసూర్య సమప్రభమ్।
దంష్ట్రాకరాల వదనం భృకుటీ కుటిలేక్షణం॥

కోటి సూర్యుల ప్రకాశం కల్గిన వానరముఖం తూర్పు దిశగ వుంది. వంపుతిరిగిన కోరలతోవున్న ఆ నల్లని ముఖంలో కోపం కనిపిస్తుంది.

\- - - === - - -

04. అస్యైవ దక్షిణం వక్త్రం నారసింహం మహాద్భుతమ్।
అత్యుగ్ర తేజోవపుషం భీషణం భయనాశనమ్॥

గంభీరంగావున్న నరసింహముఖం దక్షిణ దిశగ వుంది. భీతిగొలిపే ఈ దైవం భయాపహారి.

\- - - === - - -

05. పశ్చిమం గారుడం వక్త్రం వక్రతుణ్డం మహాబలమ్।
సర్వనాగ ప్రశమనం విషభూతాది కృన్తనమ్॥

బలాఢ్యుడైన గరుడుని ముఖం వంపుతిరిగిన ముక్కుతో పశ్చిమదిశగా వుంది. ఇది పాముల మదమణచి విషాన్ని విరిచివేస్తుంది. పిశాచ బాధలు నివారిస్తుంది.

\- - - === - - -

06. ఉత్తరం సౌకరం వక్త్రం కృష్ణం దీప్తం నభోపమమ్।
పాతాల సింహవేతాల జ్వరరోగాది కృన్తనమ్॥

ఉత్తరాభిముఖంగా నల్లగా ఆకాశంలా మెరుస్తున్న వరాహముఖం పిశాచాలు, జ్వరాలు, అనారోగ్యం వంటి పీడలను నివారిస్తుంది.

- - - === - - -

07. ఊర్ధ్వం హయాననం ఘోరం దానవాన్తకరం పరమ్।
యేన వక్త్రేన విప్రేన్ద్ర తారకాఖ్యం మహాసురమ్॥

ఊర్ధ్వముఖంగా ఉన్న భీతిగొలిపే అశ్వముఖం రాక్షస సంహారం చేస్తుంది. ఈ ముఖంతోనే తారకుడనే రాక్షసుని వధించాడు.

- - - === - - -

08. జఘాన శరణం తత్స్యాత్ సర్వ శత్రుహరం పరమ్।
ధ్యాత్వా పఞ్చముఖం రుద్రం హనుమన్తం దయానిధిమ్॥।

నిద్ర మేల్కొనగానే శరణాగతి చేసి, రౌద్రం కరుణ కలిసిన హనుమ రూపును ధ్యానిస్తే శత్రుబాధ తొలగిపోయి ముక్తిమార్గం గోచరమౌతుంది.

- - - === - - -

09. ఖడ్గం త్రిశూలం ఖట్వాఙ్గం పాశమఙ్కుశ పర్వతమ్।
ముష్టిం కౌమోదకీం వృక్షం ధారయన్తం కమణ్డలుమ్॥

- - - === - - -

10. భిన్దిపాలం జ్ఞానముద్రాం దశభిర్ మునిపుఙ్గవమ్।
ఏతాన్యాయుధ జాలాని ధారయన్తం భజామ్యహమ్॥

09.,10. రక్షణకు, జ్ఞానానికి ప్రతీకలుగా తన పది చేతులలో త్రిశూలాన్ని, ఖడ్గాన్ని, తాడను, గదను, కొండలను, వృక్షాలను, పిడికిలిని, శంఖాన్ని, నీటి కుండను ధరించిన మహర్షిని కీర్తిస్తాను.

- - - === - - -

11. ప్రేతాసనోప విష్టం తం సర్వాభరణ భూషితం।
దివ్యమాల్యామ్బరధరం దివ్యగన్ధాను లేపనమ్।
సర్వాశ్చర్యమయం దేవం హనుమద్విశ్వతో ముఖమ్॥

సర్వాభరణ భూషితుడై, దివ్యమాలను ధరించి, దివ్య గంధాన్ని పూసుకొని విశ్వమే ముఖముగా కల్గిన హనుమ శవాసనంపై కూర్చోవటం అచ్చెరువు కల్గిస్తుంది.

- - - === - - -

12. పఞ్చాస్యమచ్యుత మనేకవిచిత్ర వర్ణవక్త్రం
శశాఙ్క శిఖరం కపిరాజవర్యమ్।
పీతామ్బరాది ముకుటైరూప శోభితాఙ్గం
పిఙ్గాక్షమాద్య మనిశం మనసా స్మరామి॥

విష్ణువువలె అనేక వర్ణాలతో శోభిల్లి, పంచముఖాలు కల్గినవాడు, శిరస్సుపై ధరించిన పసుపు పచ్చని పట్టు వస్త్రంతో మెరిసిపోతూ, ఎఱ్ఱని కళ్ళతో ఎల్లవేళలా ప్రప్రథముడుగా నిలిచేవాడు, వానరాల చేత గౌరవించబడే కపిశ్రేష్ఠుని నేను మానసికంగా ధ్యానిస్తున్నాను.

- - - === - - -

13. మర్కటేశం మహోత్సాహం సర్వశత్రుహరం పరమ్।
శత్రు సంహార మాం రక్ష శ్రీమన్నాపదముద్ధర॥


Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

మహోత్సాహంతో శత్రుసంహారం చేస్తూ ప్రమాదాలబారిన పడకుండ ప్రజలను రక్షించే మర్కటేశ్వరా! నా శత్రువులను నిర్జించి, నన్ను రక్షించు.

- - - === - - -

14. ఓం హరిమర్కట మర్కట మన్త్రమిదం
పరిలిఖ్యతి లిఖ్యతి వామతలే।
యది నశ్యతి నశ్యతి శత్రుకులం
యది ముఞ్చతి ముఞ్చతి వామలతా॥

ఎడమ చేతివైపు 'హరిమర్కట' మని వ్రాస్తే చాలు. శత్రు సంహారం జరిగి, అశుభాలు తొలగిపోతాయి.

- - - === - - -

ఓం హరిమర్కటాయ స్వాహా।

ఓం నమో భగవతే పఞ్చవదనాయ పూర్వకపిముఖాయ సకలశత్రుసంహారకాయ స్వాహా।

తూర్పుదిశగా చూస్తున్న వానరముఖంతో మన శత్రువలందరిని నిర్జించే పంచముఖ దైవానికి ఈ అగ్నిద్వారా హవిస్సులు అర్పిస్తున్నాను.

ఓం నమో భగవతే పఞ్చవదనాయ దక్షిణముఖాయ కరాలవదనాయ నరసింహాయ సకలభూతప్రమథనాయ స్వాహా।

దక్షిణదిశగ చూస్తున్న నల్లని నరసింహముఖంతో సకల భూతాలను దండించే పంచముఖ దైవానికి ఈ అగ్నిద్వారా హవిస్సులు అర్పిస్తున్నాను.

ఓం నమో భగవతే పఞ్చవదనాయ పశ్చిమముఖాయ గరుడాననాయ సకలవిషహరాయ స్వాహా।

పశ్చిమదిశగ చూస్తున్న గరుడముఖంతో అన్నిరకాల విషబాధలను హరించే పంచముఖ దైవానికి ఈ అగ్నిద్వారా హవిస్సులు అర్పిస్తున్నాను.

ఓం నమో భగవతే పఞ్చవదనాయ ఉత్తరముఖాయ ఆదివరాహాయ సకలసమ్పత్కరాయ స్వాహా।

ఉత్తర దిశగా చూస్తున్న ఆదివరాహ ముఖంతో సకల సంపదను ఇచ్చి ఆశీర్వదించే పంచముఖ దైవానికి ఈ అగ్నిద్వారా హవిస్సులు అర్పిస్తున్నాను.

ఓం నమో భగవతే పఞ్చవదనాయ ఊర్ధ్వముఖాయ హయగ్రీవాయ సకలజనవశఙ్కరాయ స్వాహా।

ఊర్ధ్వదిశగా చూస్తున్న హయగ్రీవ వదనంతో సకల జీవులను ఆకర్షించే పంచముఖ దైవానికి ఈ అగ్నిద్వారా హవిస్సులు ఆర్పిస్తున్నాను.

ఓం అస్య శ్రీ పఞ్చముఖ హనుమన్మన్త్రస్య శ్రీరామచన్ద్ర ఋషిః । అనుష్టుప్ ఛందః । పఞ్చముఖవీరహనుమాన్ దేవతా । హనుమానితి బీజమ్ । వాయుపుత్ర ఇతి శక్తిః । అఞ్జనీసుత ఇతి కీలకమ్ । శ్రీరామదూతహనుమత్ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగః॥

విశిష్టమైన ఈ హనుమత్ కవచ మంత్రానికి ఋషి = రామచంద్రుడు - చందస్సు = అనుష్టుప్ - దేవత = పంచముఖ వీర హనుమాన్ - బీజం = హనుమాన్ - శక్తి = వాయుపుత్రుడు - కీలకం = అంజనీసుత - శ్రీరామదూత హనుమత్ ప్రసాద సిద్ధి కోసం హనుమత్ ప్రసాదం లభించాలని కోరుకొంటూ ఈ స్తోత్రాన్ని పఠిస్తున్నాను.

(దీనితో ఋషులనుండి ప్రారంభింప జేసిన ఔపచారాలు సమాప్తం)

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

## కరన్యాసః

ఓం అఞ్జనీసుతాయ అఙ్గుష్ఠాభ్యాం నమః।
ఓం రుద్రమూర్తయే తర్జనీభ్యాం నమః।
ఓం వాయుపుత్రాయ మధ్యమాభ్యాం నమః।
ఓం అగ్నిగర్భాయ అనామికాభ్యాం నమః।
ఓం రామదూతాయ కనిష్ఠికాభ్యాం నమః।
ఓం పఞ్చముఖహనుమతే కరతలకరపృష్ఠాభ్యాం నమః।

## అంగన్యాసః

ఓం అఞ్జనీసుతాయ హృదయాయ నమః।
ఓం రుద్రమూర్తయే శిరసే స్వాహా।
ఓం వాయుపుత్రాయ శిఖాయై వషట్।
ఓం అగ్నిగర్భాయ కవచాయ హుమ్।
ఓం రామదూతాయ నేత్రత్రయాయ వౌషట్।
ఓం పఞ్చముఖహనుమతే అస్త్రాయ ఫట్।
పఞ్చముఖహనుమతే స్వాహా। ఇతి దిగ్బన్ధః॥

## అథ ధ్యానమ్।

వందే వానర నారసింహ ఖగరాట్ క్రోడాశ్వ వక్త్రాన్వితం
దివ్యాలఙ్కరణం త్రిపఞ్చనయనం దేదీప్యమానం రుచా।
హస్తాబ్జైరసి ఖేట పుస్తక సుధా కుమ్భాఙ్కుశాద్రిం హలం
ఖట్వాఙ్గం ఫణి భూరుహం దశభుజం సర్వారి వీరాపహమ్॥


Kiron Type Institute

భావం:వానర, నారసింహ, గరుడ, సూకర (వరాహ), అశ్వ అనే అయిదు ముఖాలతో, (అనేక అలంకారాలతో, దివ్య కాంతితో దేదీప్యమానమైన 15 నేత్రాలు, పద్మాలవంటి హస్తాలు, ఖడ్గం, డాలు, పుస్తకం, అమృత కలశం, అంకుశం, పర్వతం, నాగలి, మంచం కోడు (ఖత్వాంగం), మణులు, ధరించిన వాడు, సర్ప శత్రువు అయిన గరుత్మంతుని గర్వాన్ని హరించిన వాడు అయిను హనుమంతునికి నమస్కారం.)

అథ మన్త్రః।

ఓం శ్రీరామదూతాయాఞ్జనేయాయ । వాయుపుత్రాయ ।
మహాబలపరాక్రమాయ । సీతాదుఃఖనివారణాయ ।
లఙ్కాదహనకారణాయ । మహాబలప్రచణ్డాయ ।
ఫాల్గునసఖాయ । కోలాహల సకలబ్రహ్మాణ్డ విశ్వరూపాయ ।
సప్తసముద్రనిర్లఙ్ఘనాయ । పిఙ్గలనయనాయ ।
అమితవిక్రమాయ । సూర్యబిమ్బఫలసేవనాయ ।
దుష్టనివారణాయ । దృష్టినిరాలఙ్కృతాయ ।
సఞ్జీవినీసఞ్జీవితాఙ్గదలక్ష్మణమహాకపిసైన్యప్రాణదాయ ।
దశకణ్ఠవిధ్వంసనాయ । రామేష్టాయ ।
మహాఫాల్గునసఖాయ । సీతాసహితరామవరప్రదాయ ।
షట్ప్రయోగాగమ పఞ్చముఖ వీరహనుమన్మన్త్ర
జపే వినియోగః ॥

ఓం హరిమర్కటమర్కటాయ బం బం బం బం బం
వౌషట్ స్వాహా ।
ఓం హరిమర్కటమర్కటాయ ఫం ఫం ఫం ఫం ఫం
ఫట్ స్వాహా ।
ఓం హరిమర్కటమర్కటాయ ఖేం ఖేం ఖేం ఖేం ఖేం
మారణాయ స్వాహా ।
ఓం హరిమర్కటమర్కటాయ లుం లుం లుం లుం లుం
ఆకర్షిత సకల సమ్పత్కరాయ స్వాహా।
ఓం హరిమర్కటమర్కటాయ ధం ధం ధం ధం ధం
శత్రుస్తమ్భనాయ స్వాహా।

ఓం టం టం టం టం టం కూర్మమూర్తయే పఞ్చముఖ వీరహనుమతే పరయన్త్రపరతన్త్రోచ్చాటనాయ స్వాహా।

ఓం కం ఖం గం ఘం ఙం - చం ఛం జం ఝం ఞం - టం ఠం డం ఢం ణం - తం థం దం ధం నం - పం ఫం బం భం మం - యం రం లం వం - శం షం సం హం - ళం క్షం స్వాహా ।

ఇతి దిగ్బన్ధః ।

ఓం పూర్వకపిముఖాయ పఞ్చముఖహనుమతే టం టం టం టం టం సకలశత్రుసంహరణాయ స్వాహా ।

ఓం దక్షిణముఖాయ పఞ్చముఖహనుమతే కలాలవదనాయ నరసింహాయ ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః సకల భూతప్రేత దమనాయ స్వాహా ।

ఓం పశ్చిమముఖాయ గరుడాననాయ పఞ్చముఖహనుమతే మం మం మం మం మం సకలవిషహరాయ స్వాహా ।

ఓం ఉత్తరముఖాయ ఆదివరాహాయ లం లం లం లం లం నృసింహాయ నీలకణ్ఠమూర్తయే పఞ్చముఖ హనుమతే స్వాహా ।

ఓం ఊర్ధ్వముఖాయ హయగ్రీవాయ రుం రుం రుం రుం రుం రుద్రమూర్తయే సకల ప్రయోజననిర్వాహకాయ స్వాహా ।

ఓం అఞ్జనీసుతాయ వాయుపుత్రాయ మహాబలాయ సీతాశోకనివారణాయ శ్రీరామచన్ద్రకృపాపాదుకాయ మహావీర్య ప్రమథనాయ బ్రహ్మాణ్డనాథాయ కామదాయ పఞ్చముఖ వీరహనుమతే స్వాహా ॥

భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షస శాకినీ డాకిన్యన్తరిక్షగ్రహ-పరయన్త్ర పరతన్త్రోచ్చటనాయ స్వాహా ॥

సకలప్రయోజననిర్వాహకాయ పఞ్చముఖవీరహనుమతే శ్రీరామచన్ద్రవరప్రసాదాయ జం జం జం జం జం స్వాహా ।

## ఫలశృతి:

15. ఇంద కవచం పఠిత్వా తు మహాకవచం పఠేన్నరః।
ఏకవారం జపేత్స్తోత్రం సర్వశత్రునివారణమ్॥

16. ద్వివారం తు పఠేన్నిత్యం పుత్రపౌత్రప్రవర్ధనమ్।
త్రివారం చ పఠేన్నిత్యం సర్వసమ్పత్కరం శుభమ్॥

17. చతుర్వారం పఠేన్నిత్యం సర్వరోగనివారణమ్।
పఞ్చవారం పఠేన్నిత్యం సర్వలోకవశఙ్కరమ్॥

18. షడ్వారం చ పఠేన్నిత్యం సర్వదేవవశఙ్కరమ్।
సప్తవారం పఠేన్నిత్యం సర్వసౌభాగ్యదాయకమ్॥

19. అష్టవారం పఠేన్నిత్యమిష్టకామార్థసిద్ధిదమ్।
నవవారం పఠేన్నిత్యం రాజభోగమవాప్నుయాత్॥

20. దశవారం పఠేన్నిత్యం త్రైలోక్యజ్ఞానదర్శనమ్।
రుద్రావృత్తిం పఠేన్నిత్యం సర్వసిద్ధిర్భవేద్ధ్రువమ్॥

21. నిర్బలో రోగయుక్తశ్చ మహావ్యాధ్యాదిపీడితః।
కవచస్మరణేనైవ మహాబలమవాప్నుయాత్॥

- - - === - - -

- - ఇతి శ్రీ సుదర్శనసంహితాయాం శ్రీరామచన్ద్ర సీతా ప్రోక్తం

" శ్రీ పఞ్చముఖ హనుమత్కవచం " సంపూర్ణమ్ - -

- - - === - - -

విభీషణుని కుమారుడు, నీలుని కొరకు అవతరించిన మూర్తి. అనే మరో కథనం.

శ్లో॥ విభీషణ సుతో నిలః సతతం సాధుపూజితః
పంచవక్ర్త హనుమంత ముపాసే త్సమృద్ధిభాక్

– – –

హనుమంతుడు చిరంజీవి. సూర్యుని వద్ద సర్వ విద్యలను నేర్చుకున్న నవ వ్యాకరణ పండితుడు. హనుమంతుడు రుద్రాంశ సంభూతుడు. ఆంజనేయుని పూజిస్తే అందరు దేవతలను పూజించినట్లే. వైశాఖ బహుళ దశమి శనివారం నాడు పూర్వాభద్ర నక్షత్రంలో వైధృతి యోగంలో హనుమంతుడు జన్మించాడని పురాణాల కథనం.

హనుమంతుని తొమ్మిది అవతారాలలో పంచముఖ ఆంజనేయస్వామి ఒకటి. హనుమంతుని నవావతారాలు:

01. ప్రసన్నాంజనేయస్వామి. 02. వీరాంజనేయస్వామి. 03. వింశతి భుజ ఆంజనేయ స్వామి (20 భుజాలు) 04. పంచముఖ ఆంజనేయస్వామి. 05. అష్టాదశ భుజ ఆంజనేయస్వామి (18 భుజాలు) 06. సువర్చలా సహిత ఆంజనేయస్వామి 07. చతుర్భుజ ఆంజనేయస్వామి (4 భుజాలు). 08. ద్వాత్రింశాద్భుజ ఆంజనేయస్వామి (32 భుజాలు). 09. వానరాకార ఆంజనేయస్వామి. ఈ విషయాన్ని వివరిస్తున్న శ్లోకం.

ఆద్య ప్రసన్న హనుమాన్ । ద్వితీయో వీర మారుతిః । తృతీయో వింశతి భుజః ।
చతుర్థ పంచ వక్త్రక । పఞ్చమో అష్టాదశ భుజః శరణ్య సర్వదేహినామ్॥
సువర్చలా పథి షష్టః । సప్తమస్తు చతుర్భుజః ।
అష్టమ కథితశ్రీమాన్ । ద్వాత్రింశత్ భుజమణ్డలా ।
నవమో వానరాకార ఇత్యేవ నవరూప ధృత్॥

శనివారం ఆంజనేయస్వామికి పూజచేసి ఉపవాసం ఉండడం వలన శని ప్రభావ దోషం పోతుందని ప్రాశస్త్యం. – ఒక సందర్భంలో శనీశ్వరుడు తన ప్రభావంతో ఆంజనేయ స్వామిని వశపరచకోవాలని భావించడం – ఆ క్రమంలో ఆంజనేయస్వామి శనీశ్వరుడిని తలక్రిందులుగా వేలాడ దీయడం – శని తన తప్పుని తెలుసుకుని ఆంజనేయుని శరణువేడి ఇకపై ఆంజనేయ భక్తుల జోలికి తాను రానని చెప్పడం – ఈ క్రమంలోనే శనిదోష నివారణకు ఆంజనేయుని పూజించడం జరుగుతుంది అని ఒక నానుడి.

==========



## సువర్చల హనుమంతుల వివాహానికి మరో కథనం:

సువర్చల సూర్యభగవానుని కుమార్తె. ఆమె సూర్యుని కాంతి (వర్చస్) నుండి జన్మించింది. సూర్యుని కాంతిని ఎవరూ భరించలేరు. కాని హనుమంతుడు తన గురువైన సూర్య భగవానుడి నుండి తన వేదాధ్యయనాలను సాధించాడు.

సూర్యుడు గురుదక్షిణగా తన కూతురు సువర్చలను వివాహం చేసుకోమని హనుమంతుని అడుగుతాడు. ఈ విషయం " పరాశర సంహిత " లో ప్రస్థావించబడింది.

ఓ హనుమా! సువర్చల అయోనిజ. (సూర్యుని వర్చస్సునుండి జన్మించింది). ప్రపంచం ఆమెను భరించలేక పోతోంది. ఆమెను నీవు వివాహం చేసుకో అని సూర్య దేవుడు అడుగుతాడు. ఇంకా సూర్యుడు మాట్లాడుతూ.. నీవా అగ్నిపుత్రుడవు. నీవు మాత్రమే ఆమెను భరించగలవు. ఇది నీ బ్రహ్మచర్యానికి భంగం కలిగించదు. నా కూతురుని వివాహం చేసుకున్నాక కూడా నువ్వు బ్రహ్మచారిగా ఉండేలా వరమిస్తాను. నువ్వు పుట్టిన బ్రహ్మచారివి. నా సువర్చలను పెళ్లాడినా కూడా నీవు "ప్రజాపత్య బ్రహ్మచారి"గానే ఉంటావు. ఈ వివాహం కేవలం విశ్వ కళ్యాణం కోసమే. మీరు శాశ్వతమైన బ్రహ్మచర్యాన్ని కొనసాగించవచ్చు.. అని చెప్పడంతో హనుమ సూర్యునికి తాను ఇవ్వవలసిన గురుదక్షిణ నిమిత్తం సువర్చలను వివాహం చేసుకోవడం అనే ప్రక్రియకు అంగీకరిస్తాడు.

జ్యేష్ట శుక్ల దశమి రోజున ఉత్తరా నక్షత్రయుక్త సింహ లగ్నంలో హనుమంతుడు సువర్చలను వివాహం చేసుకోవడం జరిగింది.





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియచేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)